# గొల్లభామ కలాపం

శ్రీమతి తిరుకొండ వెంగమాంబగారు రచించిన కథే ఈ గొల్లభామా కలాపానికి మూలం. ఈ గొల్లభామ కలాపంలో గొల్లభామ తన మాటల చాతుర్యంతో అనేకాలయిన ధర్మసూక్ష్మాలు చెబుతారు. నాట్యానికి తగ్గట్టుగా వాద్యాలు మద్దెల, వయొలిన్, పాటపాడేవారు ఉంటారు. వర్ణాలు, ద్విపదలు, జావళీలు, దరువులకు ప్రాధాన్యత ఇవ్వబడింది. ప్రాచీన సాంప్రదాయంతో కథ సాగుతుంది.

ఈ గొల్లభామాకలాపనికి శిక్షణ యిచ్చేవారు శ్రీమతి అలవేలు మంగతాయారు (అన్నాబత్తుల లక్ష్మీ  మంగతాయారు). వీరు వారి అమ్మమ్మగారైన శ్రీమతి తిరుకొండ వెంగమాంబగారి వద్దనేర్చుకొన్నారు. వీరి అమ్మమ్మగారు 50 సంవత్సరాలు చాలా సభలలో ప్రదర్శనలను జరిపి బహుమతులు పొందారు. వీరిది తూర్పు గోదావరి జిల్లాలోని ముమ్మిడివరం. వీరిది దేవదాసి సాంప్రదాయం. వీరు ముమ్మిడివరం ఉమాసూరేశ్వర స్వామి వారి దేవస్థానంలో నర్తకులు (దేవ గణికలు).

చుట్టుప్రక్కల గ్రామాలలో పెళ్ళిళ్లు, కల్యాణ ఉత్సవాలకు ఈ కార్యక్రమం ఏర్పాటుచేస్తూ వుంటారు. శ్రీమతి అలివేలు మంగతాయారు తమ ఇంటిలో ఈ విద్యకు ఉచితశిక్షణ ఇచ్చుచుండుటవల్ల క్రొత్తవారు ఈ విద్యను అభ్యసించుచున్నారు. ఈ కళకు ప్రజాదరణ బాగానే ఉంటుంది.